# సంకల్పం

సుజాతకోకిల

'అక్క... అక్క ఎక్కడున్నావ్' ఎక్కడ లేని కోపంతో పరిగెడుతున్నట్టుగా లోనికి వస్తు పిలుస్తున్నాడు మాణిక్యం.

ఏంటి రా ఏంటి ఆ కంగారు ఎందుకంత గొంతు చించుకొని అరుస్తున్నావ్ ఏమైందిరా ఇప్పుడు అంటూ తమ్ముడి కంగారు చూసి అడిగింది.

ఇది విన్నావా అక్క ఎంత విడ్డూరమో ఈ వింత ఎక్కడైనా ఉంటుందా అక్క అంటూ పూర్ణచందర్ జరిగిందంతా చెప్తూ చూసావా అక్క. వాళ్ళు ఎంత మోసం చేస్తున్నారో

"ఎవర్రా ఎవరు మోసం చేస్తున్నారు ఆ కంగారు ఆపు ముందు అంది!"

ఇంకా ఎవరు మా అక్కలు ఓకే కడుపులో పుట్టిన మా అక్కలు ఎందుకక్కా నాకే ఇలా జరుగుతుంది.

వసుధ,పూర్ణచందర్ కి వరుసకు అక్కవుతుంది ఏ కష్ట సుఖమైన తనతోనే చెప్పుకుంటాడు.

తనని ఎంతో ఓదారుస్తూ సొంత అక్క కంటే ఎక్కువగా చూస్తూ తన కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుంది.

అందుకే ఏ బాధైనా తనతో చెప్పుకుంటాడు

మళ్లీ ఏం చేశారు రా మళ్లీ కలిసి పోయారుగా ఇంతలోనే మళ్లీ ఏమైందిరా బానే ఉన్నారుగా ఇన్ని రోజులు

ఏం బాగుండడమో అక్క ఏదో పెద్దలు చెప్పారని అలా ఉన్నారే కానీ మళ్ళీ ఏదా తధానే నేను ముగ్గు పోసి ఎన్ని రోజులైంది పని వాళ్ళని కూడా పనిచేయని ఇవ్వడం లేదు వాళ్ళ పనికి అడ్డం వస్తుందని సుతార్లను బెదిరించి తర్వాత చేస్తామని రేపు మాపు అంటూ చెప్పమని బెదిరిస్తున్నారట మా పేరు చెప్పవద్దని చెప్పారట

నా ప్లేస్ లో వాళ్ళు ఇటిక ఉస్క సామాన్లు పెట్టుకుంటూ సుతార్లను బెదిరిస్తున్నారని నాకు తెలిసింది అలా ఆటంకాలు చేస్తూనే ఉన్నారు. పని చేయనివ్వడం లేదు అక్క బాధపడుతూ పోయాడు.

మొన్న వాళ్ళ ఇంటికి పోయావు బానే ఉన్నారు కదా అనుకున్నాను మళ్లీ ఏం రోగాలో ఏంటో అనుకుంది తన మనసులో.

అవునక్కా బానే మాట్లాడింది నేను బానే ఉంది కదా అని నేను అనుకున్నాను.

పెద్దక్క కూతురితో మాట్లాడి నా బాధ చెప్పాను. ఆ పెద్దక్క రెండో అక్కతో ఏం చెప్పిందో కానీ రెండో అక్క సెల్లు బ్లాక్ చేసి పెట్టింది. ఎందుకక్కా వాళ్ళు ఇలా చేస్తున్నారు

వాళ్లకు ఏముంటే నాకేంటి అక్క వాళ్ల సొమ్ము నేనేమైనా అడుగుతున్నానా ! నా తండ్రి సొమ్ము తీసుకొని నన్ను ఇంత ఘోరంగా ఏడిపిస్తున్నారు

వాళ్ళు ఏం బాగుపడతారు అక్క వాళ్లకు డబ్బుంటే నాకేంటి అక్క ఉంటే వాళ్లే సుఖపడతారు నాకేమైనా ఇస్తారా అక్క!'

ఏముంటే ఏంటి రా డబ్బు ఉందని ఆ అహంకారం నీ పైన చూపిస్తే వాళ్లేం బాగుపడతారు

అదేరా పొగరుపోతుతనాలు వాళ్లేం అనుభవిస్తారు కానీ రా నువ్వేం బాధపడకు

"ఇంత ఘోరం ఎక్కడైనా ఉంటుందా అక్క ఎందుకురా బాధపడతావు ఇలాంటి పిచ్చిపిచ్చి విమర్శలకు బాధపడితే ఎలా బాధపడకురా ఓపిక పట్టు ఒకరిని బాధ పెడితే ఎంత పాపమో ఆ విషయం వాళ్ళకి తెలిసి వస్తులేదు. నువ్వేం దిగులు పడుతూ కూర్చోకు నీ మంచి మనసుకు మంచి రోజులే వస్తాయి.

అక్క నేనేం పాపం చేశానని నన్ను అలా బాధ పెడుతున్నారు నేను కూడా ఆ తండ్రి కడుపులోనే పుట్టాను కదా! అక్క !'

ఎందుకురా బాధపడతావు నీకు చేసిన అన్యాయం అనుభవించకపోరు.ఇంకా ఏం తింటారు రా ఉన్నదంతా జేబులు నింపుకున్నారు. ఒకరిని అన్యాయం చేసి తిన్న సొమ్ము ఎప్పటికీ వాళ్లకు మిగలదు నువ్వు చూస్తూ ఉండు ఇంకా ఏముందని బాధ పెడతారు.

నువ్వు బాధపడకు ఎదిగే కొద్దీ ఒదిగిఉండాలని వాళ్లకు తెలియడం లేదు పొగడ్తలకు లొంగని వారు ఉండరు కానీ డబ్బు అహంకారంలో మునిగి తేలుతూ మాంత గొప్ప వాళ్ళు లేరు అనుకుంటున్నారు.

వాళ్ళు ఏం చెప్తే అదే వేదమని అందరు వింటున్నారని సంబరపడుతున్నారు రా ఎన్ని రోజులు రా బాధ పెడతారు.

ఎప్పుడో ఒకరోజు చేసిన పాపం అనుభవించక పోరు ఆ దేవుడనే వాడు ఒకడున్నాడు.అన్ని రోజులు మనవే అనుకుంటున్నారు వాళ్ళు ఎప్పుడో నీ ఉసురు తాగక మానదు నువ్వు బాధపడకు అనింది అక్క మాటల్లో మర్చిపోయ నువ్వు తిన్నావా అని అడగడమే మర్చిపోయాను.

ఆ బాధలకు ఆకలి ఎప్పుడో చచ్చిపోయింది. పిచ్చివాడా నీ అంత అమాయకుడు ఎవరు ఎవరైనా ఉంటారా!

మనల్ని ఏడిపించే వారిని చూస్తూ నువ్వు ఏడుస్తూ కూర్చుంటే ఎలా మనల్ని ఇంకా ఏడిపిస్తూ ఉంటారు నువ్వు వాళ్ళని ఏడిపించేలా ఉండాలి నీకు మంచి రోజులు వస్తాయి నువ్వు ధైర్యంగా ఉండు.

న్యాయానికి మంచి రోజులు లేకపోవచ్చు కానీ అన్యాయం ఎక్కువ కాలం నిలవదు అది గుర్తుపెట్టుకో అంటూ సమాధానపరిచి ధైర్యం చెప్పి పంపించింది.

***

